

## మోర్తాడ్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 10 :

మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు.



మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ తిరుమల, తహశీల్దార్ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.స్వప్న తదితరులు ఉన్నారు.

## ముంబైలో సర్వజాతి ధర్మ సమ్మేళనంలో ఐక్యత రాగం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 10:

పీపుల్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఇద్ మిలన్ పురస్కరించుకొని బుధవారం ముంబైలోని ఖిలాఫత్ హౌస్ లో సర్వజాతి ధర్మ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ముస్లిం, క్రిస్టియన్, జైన్, పార్సీ, మరాఠా, కోలి (బెస్త), బంజారా, బండారి (గౌడ), మాల జాతికి చెందిన ప్రతినిధులు హాజరైనారు.




ఈ శుభ సందర్భంగా "కమిటీ" వారు ప్రతి కుల నాయకులకు పుష్పం ఇచ్చి శాల్వకప్పి సన్మానించారు. ఇందులో సిక్కుధర్మ గురువు సర్దార్ హర్విందర్సింగ్ ఖల్సా, పార్సీ ధర్మగురు, వరల్డ్ మెమన్ ఫెడరేషన్ నాయకులు ఇక్బాల్ మెమన్, షానవాజ్ థానవాలా, ఖురేష్ కమ్యూనిటీ నేత అయ్యూబ్ ఖురేషి, భత్కల్ సమాజ్ ముంబై నేత ఆదిల్ నగర్మర్, సమానీ జమాత్ ముంబై నేత రియాజ్ సమాని, ముస్లిం సంభాజి బ్రిగేడ్ నేత ఆకిఫ్ దఫేదార్, కాంగ్రెస్ నేత నజుద్దీన్ రయీన్, శివసేన యు.టి.బి కార్యదర్శి డా.సంజయ్ పాటిల్ లు ఉపన్యసించారు. ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ మనువడు తుషార్ గాంధీ మాట్లాడుతూ 1992లో అద్వానీ తన రథయాత్రను బుల్డోజర్ గా ఉపయోగించి బాబ్రీ మసీదును అమరత్వం చేసిన నాటి నుంచి మనం సరైన పద్ధతిలో వారిని ఎదుర్కొనలేక పోయామని ఆవేదన చెందారు. వారిని అంచనా వేయడంలో మన ద్వారా కూడా పొరపాట్లు జరిగాయని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరముందన్నారు. బాపూజీ కాలంలో అనేక పద్ధతుల్లో స్వతంత్ర పోరాటం చేసినట్లు నేడు మనువాద ఫాసిజంపై ఉద్యమించాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. విజయం నిజమైన హిందువుల ఐక్యత తోపాటు సర్వ ధర్మీయులదే అంటూ ఆశాభావం వ్యక్తపర్చారు. కార్యక్రమానికి ఉర్దూ హిందుస్థాన్ టైమ్స్ ఎడిటర్ సర్ఫరాజ్ అర్జు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తెలుగు ప్రతినిధిగా మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

## శుభ్రపర్చిన ధాన్యం తెచ్చి పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు హితవు





నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 10 :

ఆర్మూర్ మండలం మంథని, జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం తూకంలో ఏమైనా తేడాలు ఉంటున్నాయా అని ప్రశ్నించగా, ఒక్కో బస్తాకు 41.5 కిలోల చొప్పున తూకం జరుపుతున్నారని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిలువ చేసిన ధాన్యం రాశులను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. గ్రెయిన్ క్యాలిపర్ ద్వారా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సన్న ధాన్యం ఉందా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపారు. మంథని గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. అకాల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నందున రైతుల నుండి వేగవంతంగా ధాన్యం సేకరిస్తూ, వెంటదివెంట నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సన్నాలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున గత సీజన్ తో పోలిస్తే ఈసారి యాసంగిలో 80 శాతానికి పైగా సన్న రకం ధాన్యం పండించారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లను వేగవంతం చేస్తూ, నిర్దిష్ట గడువుకు ముందే ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలతో కూడిన రసీదును తప్పనిసరిగా అందించాలని, ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను కూడా సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చేయూతను అందిపుచ్చుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలి



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 10:

వివిధ పరిస్థితుల కారణంగా సమాజంలో దుర్భర స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్న వారికి తోడ్పాటుగా నిలిచేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున అందిస్తున్న చేయూతను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలని జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మినీ మోడ్యూల్ క్యాంపు నిర్వహించారు. దాతల సహకారంతో పలువురికి కుట్టు మెషీన్లు, ప్రభుత్వ బాలికల పాఠశాలలు, డిచ్పల్లి మానవతా సదన్, కస్తూర్బా విద్యాలయాలకు సానిటరీ నాప్కిన్ వెండిరగ్ మెషీన్లు పంపిణీ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తరపున అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులను, మెప్మా ఆధ్వర్యంలో 21 స్వయం సహాయక సంఘాలకు రూ. 2.50 కోట్ల విలువ గల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందజేశారు. జిల్లా జడ్జితో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు, అసంఘటితరంగ కార్మికులు వంటి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి, సమాజంలోని పేదరిక నిర్మూలనకు పాటుపడాలనే జాతీయ న్యాయ సేవా సంస్థ లక్ష్యానికి అనుగుణంగా డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఈ మోడ్యూల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదివరకు కూడా విద్యార్థినులు, యువతులకు స్వీయ రక్షణలో శిక్షణ కార్యక్రమాలను, పలువురికి అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలను కల్పించామని, అనాథ బాలికలను దత్తత తీసుకుని కార్పొరేట్ విద్య సంస్థలలో చదివించడం జరుగుతోందని, డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఏకకాలంలో 14 వేల మంది విద్యార్థినులు, యువతులకు కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదయ్యిందని హర్షం వెలిబుచ్చారు. జిల్లా యంత్రాంగంతో పాటు, అన్ని శాఖలు, అన్ని వర్గాల వారి సహకారంతో, తోడ్పాటుతోనే డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టగలిగామని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తోడ్పాటును అందించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అందించిన సహకారం మరువలేనిదని జిల్లా జడ్జి డీఎల్ఎస్ఏ తరపున కృతజ్ఞతలు తెలిపారు. వివిధ వర్గాల వారికి అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఎంతగానో పని ఒత్తిడితో కూడుకుని ఉండే విధుల్లో కొనసాగుతున్నప్పటికీ జిల్లా జడ్జి విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం తరపున భాగస్వామ్యం అయ్యే అవకాశం లభించడం సంతోషాన్ని కలిగించిందని, ఇకముందు కూడా డీఎల్ఎస్ఏ కార్యక్రమాలకు తప్పనిసరిగా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఆయా వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న తోడ్పాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకున్నప్పుడే నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలకు సార్థకత చేకూరుతుందని అన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, పేదరికం అంటే కేవలం ఆర్థికపరమైనది మాత్రమే కాదని, అందాల్సిన సేవలు అందకపోవడం, విద్య, వైద్య సేవలకు దూరంగా ఉండడం వంటివి కూడా పేదరికంగానే పరిగణించబడతాయని అన్నారు. ఎవరికి వారు తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉన్నప్పుడే, వాటిని పరిపూర్ణంగా పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఏదైనా విషయంలో హక్కులకు భంగం కలిగితే వాటి కోసం వివిధ మార్గాలలో కృషి చేయవచ్చని సూచించారు. వివిధ వర్గాల వారికి డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో తోడ్పాటును అందించేందుకు జిల్లా జడ్జి కనబరుస్తున్న చొరవ ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. ఈ తరహా తోడ్పాటును సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుట్టు మెషీన్లు, సానిటరీ నాప్కిన్ వెండిరగ్ మెషీన్లు సమకూర్చిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



అడ్డగూడూర్/ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లోని చౌళ్లరామారం గ్రామానికి చెందిన నిమ్మనగోటి శ్రీనివాస్ యాదగిరిగుట్ట R&B AE నుండి DE గా సెలెక్ట్ అయ్యారు.అలాగే వారి పుట్టినరోజు సందర్భంగా చౌళ్ల రామారం ప్రైమరీ స్కూల్లో R&B DE నిమ్మనగోటి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు చిన్నపిల్లల తో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి చిన్నపిల్లలతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట తోట రవీందర్ ,ఖమ్మంపాటి సోమన్న, అల్లం వెంకన్న బాకీ రాంబాబు ,మందుల సోమన్న, ఖమ్మం పాటి మధు ,పాల్గొన్నారు

## సఖి కేంద్రంలో మహిళలకు సరైన న్యాయం లభిస్తుంది




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సఖి కేంద్రంలో మహిళలకు సమన్యాయం జరుగుతుందని నిర్వాహకులు లావణ్య పేర్కొన్నారు. మంగళవారం సూరారం సఖి కేంద్రం 2 తరుపున వెంకట్ రమణ కాలనీ ప్రభుత్వ పాఠశాల యందు మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా సఖి టీం సభ్యులు సఖి సర్వీసెస్ గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలకు ఎదురయ్యే శారీరక వేధింపులు, వరకట్నం వేధింపులు Domestic violence issues గురించి వివరిస్తూ, ఈ సమస్యలు ఉంటే ఉమెన్ హెల్ప్ లైన్ 181 ని సంప్రదించాలని తెలిపారు. సఖిలో మహిళలకు న్యాయ సహాయం, మెడికల్ అండ్ షెల్టర్, కౌన్సిలింగ్ సహాయం అందుతుందన్నారు. సఖి కేంద్రం కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ చేసి, సఖి ఆఫీస్ లో సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల గురించి వివరించి, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్స్ ని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఎ డబ్ల్యు డబ్ల్యు కార్యకర్త శోభ, కేసు వర్కర్ లావణ్య, పారామెడికల్, అక్షయ, టీచర్స్, మహిళలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ శేషగిరిరావు

అడ్డగూడూర్/ ఏప్రిల్ 10 (ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అడ్డగూడూరు తహసిల్దార్ శేషగిరిరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వను నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు, ఏ గ్రేడ్ ధర 2320/-, బి గ్రేడ్ ధర 2300/-, సన్న ధాన్యానికి 500 /- రూపాయలు బోనస్ పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగ చారి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఏపిఎం వెంకటేశ్వర్లు, సిసి యాదయ్య,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమన్న, మేకల పవన్, మండల సమైక్య అధ్యక్షురాలు అల్లే కల్పన, కొనుగోలు నిర్వాహకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అక్షరభ్యాస కార్యక్రమం

అడ్డగూడూరు/ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల కేంద్రంలో మూడవ అంగన్వాడి కేంద్రంలో గురువారం



పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్వైజర్ మధురమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మధురమ్మ మాట్లాడుతూ.. చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు , యుక్త వయసు మహిళలకు బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . అనంతరం అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన గజ్జెల్లి రేష్మ- బాబు దంపతుల కూతురు అశ్వినికి అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మల్లమ్మ, రాములమ్మ, నాగమ్మ, వైద్య సిబ్బంది మరియరాణి, ఆశా వర్కర్లు, తల్లులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఆయా యాదమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13న గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

## రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 10 ( ప్రజా కలం ప్రతినిధి )

లక్కీ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ ఏప్రిల్ 13న బీపీ మండల్ యాదవ్ గారి వర్ధంతి పునస్కరించుకొని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఇదే లక్కీ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుతుందని దీనికి అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ప్రజాప్రతినిధులు, హాజరై గొల్ల కురుమల గొర్రె ల కాపరుల ప్రస్తుత స్థితిగతులుసహకార సంఘాల నిర్వహణ సంక్షేమం పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతెన్నులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు 13న ఉదయం 10గంటలకు జండా విష్కరణ అనంతరం వక్తల అతిధుల సందేశాలు వుంటాయన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సుక్కల సత్యం యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ యువత గౌరవ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్ యాదవ్,యాదగిరి గుట్ట మండలం అధ్యక్షులు పసుల బాలయ్య యాదవ్,సోము రమేష్ కురుమ గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం బీబీ నగర్ మండల అధ్యక్షులు, ఆకుల శ్రీనివాస్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ ఆలేరు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# ప్రాపర్టీ టాక్స్ వసూలు షురూ

## ఆస్తిపన్ను వసూలపై చూపిస్తున్న శ్రద్ధ మౌలిక వసతుల కల్పనలో ఎందుకు చూపడం లేదు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఫైనాన్షియల్ ఇయర్ 2025-26 సంవత్సరానికి ఆస్తిపన్ను వసూలు షురువయ్యాయి. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని గల్లికొక సమస్య ఉందని వాటిని పరిష్కరించండి. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు వివిధ వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు స్పందించడం లేదు. ఆస్తిపన్ను వసూలు కోసం మాత్రం ప్రజల దగ్గరికి వచ్చి 5శాతం రిబేట్ అందిస్తున్నాము మీ ప్రాపర్టీ టాక్స్ ని పే చేయండి, అభివృద్ధికి సహకరించండి అని ప్రకటనలతో పాటుగా వివిధ కాలనీలలో ప్రచారం చేస్తున్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అత్యధికంగా ప్రాపర్టీ టాక్స్ పన్ను వసూలు చేసి ఖజానా నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఇంటి పన్ను చెల్లింపులపై 5% రాయితీ కల్పించడం ప్రజలు స్వాగతిస్తున్నప్పటికీ ఆస్తి పనుల ద్వారా వసూలైన ఆ డబ్బును ప్రజల కనీస మౌలిక వసతులను మెరుగుపరచడానికి ఉపయోగించకుండా ఇతర పనులకు మళ్ళించడం సరైంది కాదని స్థానికులు అంటున్నారు. సరియైన పద్ధతి కాదని గత ఆర్థిక సంవత్సరం 2024- 25 లో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి దాదాపు 53 కోట్లు వసులైంది. గతంలో మూడు గ్రామ పంచాయతీలుగా ఉన్న నిజాంపేట, బాచుపల్లి, ప్రగతినగర్ కలిసి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత ఒకే ప్రాపర్టీ టాక్స్ వసూలు విధానం లేదని ఇప్పటికైనా నిజం పేట మున్సిపల్ కమిషనర్ ఒకే కార్పొరేషన్ ఒకే ప్రాపర్టీ టాక్స్ విధానాన్ని ప్రవేశపెట్టాలని గత పాలకమండలిలో దొంగ చాటుగా ప్రాపర్టీ టాక్స్ రేట్లు పెంచిందని స్థానికులు గుర్తు చేశారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు బిజెపి ధర్నా చేస్తే అప్పటి పాలకమండలిలో ఉన్న సభ్యులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేపర్ స్టేట్మెంట్లు ఇచ్చినటువంటి సభ్యులే ఇప్పుడు వాళ్లే ప్రాపర్టీ టాక్స్ను తగ్గించాలని వినతి పత్రాలు సమర్పించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్పొరేషన్ మొత్తంలో కూడా గ్రంథాలయ పన్నును వసూలు చేస్తూ ఉన్నారు, ఇప్పటి వరకు ఆ గ్రంథాలయ నిర్మాణం ఎక్కడ ఉందో తెలియదని ఇప్పటికైనా ప్రజలపై భారం మోపకుండా ప్రాపర్టీ టాక్స్ రేట్లను తగ్గించడమే ప్రజా అవసరాలకు అవసరమైన వివిధ మౌలిక వసతులను కల్పించడంలో ఇక్కడి స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ చొరవ



చూపాలని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు.

# మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించుకుందాం

## - ఆవుల రాజిరెడ్డి, రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్

మెదక్ ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి) మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించుకుందామని ఆవుల రాజిరెడ్డి, రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ లు అన్నారు. కొల్చారం మండలం సంగా యిపేట గ్రామం నుంచి రంగంపేట గ్రామం వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం,పాదయాత్ర కార్యక్రమాన్ని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డిలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టెంకాయ కొట్టారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి,మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్ర మాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిం దన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాల న్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు, గ్రామస్థాయి, బ్లాక్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి





సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని కూల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# దుద్దెడలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నూనె కుమార్

## - సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

గజ్వేల్ నియోజకవర్గం:10 ఏప్రిల్ 2025 (ప్రజాకలం ప్రతినిధి)

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని బి ఆర్ ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. గురువారం గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండలం దుద్దెడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుద్దెడ గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు జక్కుల మమత 13,500, కురాటి లావణ్య 9500, సంగు రమణ 17,500 రూపాయల చెక్కులను బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ దుద్దెడ గ్రామానికి చెందిన ఈ ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కు మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డిసహకారంతో మంజూరయ్యాయని అన్నారు. నిరుపేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడి ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకువస్తే ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి ఎల్ఓసి ద్వారా, డిశ్చార్జ్ అయిన తర్వాత అయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రాకముందుకు సీఎంఆర్ఎఫ్ ఇక్కడి ప్రజలకు అందుబాటులో లేదని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో ఏ మూలన, ఏ పల్లెనా ఎవరికి ఏలాంటి ఆరోగ్యపరంగా ఇబ్బంది జరిగిన సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని



అందించి నిరుపేద, మధ్యతరగతి ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడానికి కేసీఆర్ ప్రభుత్వం తీవ్రంగా కృషిచేసిందని అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో విద్య వైద్యం పట్ల రాష్ట్రంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దానివల్ల ప్రజలు చాలా నానఅవస్థలు పడుతున్నారని, మాటలకు పరిమితం కాకుండా ప్రజల పట్ల శ్రద్ధ వహించి ప్రజల బాగోగుల కోసం పనిచేయాలని హితవు పలికారు. విద్యా వైద్య పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని కేసిఆర్ ప్రభుత్వం దేశంలోనే ముందు వరుసలో తెలంగాణ రాష్ట్రాన్ని ఉంచిందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్టి సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, యువజన విభాగం నాయకులు గుర్రాల రాజు యాదవ్, ఆరెళ్ళ అఖిల్ గౌడ్, గాధగోని రాకేష్ గౌడ్, చిక్కుడు సాయి ముదిరాజ్, జక్కుల బాలు యాదవ్, కురాటి రాజు యాదవ్, సంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 10.

రాబోయేతరం ఆరోగ్యవంతంగా ఉండాలంటే పౌష్టికాహారం అందించాలని పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు తప్పనిసరి పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామారం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ లో భాగంగా చేతుల పరిశుభ్రత, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం, రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు బొమ్మలు వేయించడం, మాట్లాడించడం, ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తహీనత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో




పాటు చిరుధాన్యాలను అందిస్తామని, రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆహారంగా అందిస్తామని తెలిపారు. చేతి పరిశుభ్రత వలన కలిగే లాభాలు అపరిశుభ్రత వల్ల కలిగే సమస్యల పై అవగాహన కల్పించారు. మనం ప్రతిరోజూ తినే ఆహార పదార్థాలను చేతుల ద్వారానే తీసుకుంటామని అలాంటి చేతులు అపరిశుభ్రంగా ఉంటే అనేక కంటికి కనపడని సూక్ష్మజవులు క్రిములు చేతులపై ఉంటాయని, మనలాగే చేతులను శుభ్రం చేసుకోకుండా ఆహారాన్ని తీసుకుంటే అనారోగ్యానికి గురవుతున్నారు. తప్పనిసరిగా మలవిసర్జనకు తర్వాత భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవడాన్ని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఆ తర్వాతనే ఆహారపదార్థాలను భుజిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పున్నమ్మ , సరస్వతి, ఆయా రేణుక, గర్భిణి, బాలింత మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి రథ ఊరేగింపు



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 10 : దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారా మచంద్రస్వామి బ్రహ్మోత్స వాల్లో బాగంగా గురువారం రాములోరి రథ ఊరేగింపును గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. యువకుల కేరింతలు, నృత్యాలు బాజా బాజంత్రిల మద్యం రాములోరి రథోత్సవం ముందుకు సాగడంతో దారి పోడవున యువకులు, గ్రామస్తులు ఉన్నారు. అలాగే మహిళలు మంగళ హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు
## వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలి
### - బీజేపీ నాయకులు



గజ్వేల్:10 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్ డివిజన్లో 832 కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పెండింగ్లో ఉన్నందున వెంటనే వాటిని అర్హులకు పంపిణీ చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ తలపెట్టిన పథకం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తానే స్వయంగా తుంగలో తొక్కడం దురదృష్టకరం గజ్వేల్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులు ఆరు నెలలుగా ఎదురుచూపులు తప్పడం లేదు చెక్కులు ఆర్డీవో కార్యాలయంలోనే మూలుగుతున్నాయి చెక్కులు ఇవ్వాలంటూ కార్యాలయాలు చెట్టు చెక్కులు అరిగేలా లబ్ధిదారులు తిరుగుతున్న వారి పట్టించుకునే నాధుడు కరువయ్యాడు రాష్ట్రమంతటా చెక్కులు పంపిణీ అవుతుంటే గజ్వేల్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు మాత్రం బిక్కుబిక్కుమంటూ ఎదురుచూపులు తప్పట్లేదు గజ్వేల్ ప్రజలు కేసీఆర్ గారిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపితే గెలిపించిన ప్రజల మీదనే కక్ష సాధింపు చేస్తున్నాడు కెసిఆర్ తను ముఖ్యమంత్రిగా ఉండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ చేయాలని జీవో ఇచ్చిన కెసిఆర్ ఏ ఫామ్ హౌస్ మత్తులో పడి మర్చిపోయాడు ఇప్పటికైనా వెంటనే ఫామోజును వీడి గజ్వేల్ కు వచ్చి ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న 832 కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ప్రజలకు అందుబాటులో లేకుండా గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉంటున్న ఎర్రవల్లి ఫామ్ హౌస్ ను అలాగే ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ ను పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులతో ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కుడిక్యాల రాములు, ఎలకంటి సురేష్, నత్తి శివకుమార్, చెప్యాల వెంకట్ రెడ్డి, మన్నె శేఖర్, కొందడం శ్రీనివాస్ రెడ్డి, పల్లె రమేష్ యాదవ్, మాడ్గురి నరసింహ ముదిరాజ్, నాగు ముదిరాజ్, పంజా బాలయ్య,నాయిని సందీప్ కుమార్, మంద వెంకట్, భాస్కర్ రెడ్డి, అర్కే యాదవ్, ప్రవీణ్ ,మైస విజయ్, బినమైన ప్రభాకర్, కుంకుమ రాణి, నీరజ, స్వరాజ్యలక్ష్మి, వడ్డేపల్లి ప్రసాద్, దువ్వల రాజు, కర్ణల శ్రీనివాస్,గణపతి, మహేష్ చారీ, అనిల్,సాయి కిరణ్, ప్రభు,చాకలి రాజు, నాంపల్లి కరుణాకర్,నరసింహ రెడ్డి,చందు, ప్రభాకర్ ,రాజురాజేశ్వర్, రామస్వామి ,వేణు గోపాల్ రాజు, కన్నా రజక, గోపాల్ యాదవ్, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి
### - తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు బైరాగి మోహన్
### - జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

గజ్వేల్:10 ఏప్రిల్ 2025 (ప్రజా కలం ప్రతినిది)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు సమస్యలతో సతమతమవుతున్నారని ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి హామీలను అమలు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం, గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం గోడ పత్రిక



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు,జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ ఈ సమ్మేళనంలో రూపొందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13 వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, జర్నలిస్ట్ నాయకులు ఆనంద్ రావు, చంద్రకాంత్ రెడ్డి,ప్రవీణ్, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు మహమ్మద్ గౌస్, మన్నే గణేష్,కొంగరి శ్రీనివాస్, ఉషనగళ్ళ నర్సింలు,ఇంద్రకరణ్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు రైస్ మిల్లులు

హైదరాబాద్ : మహిళలు తమ కాళ్లపై నిలబడేలా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సౌర విద్యుదుత్పత్తి రంగాల్లో మహిళలను ప్రభుత్వం భాగస్వాములు చేసింది. తాజాగా రైస్‌మిల్లుల పరిశ్రమలో వారికి అవకాశాలు కల్పించాలని భావించి అందుకు కార్యాచరణను ప్రారంభించి ంది. మహిళా సంఘాలకు తోడ్పాటు అందించేందుకు ప్రతి మండలంలో ఒక రైస్‌మిల్లు నిర్మించేందుకు సర్కార్ ప్లాన్ చేస్తోంది. ఇటీవల మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడు తూ.. ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్‌మిల్లులు ఏర్పాటు, గోదాములు నిర్మించి ఇస్తామ ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో మహిళా సమాఖ్యలు ఉన్నాయి. మొత్తం 553 మండల మహిళా సమాఖ్యలు ఉండగా.. గ్రామస్థాయిలో 18000 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. మహిళా సమాఖ్యలున్న మండలాలకు ఒక్కో రైస్‌మిల్లు చొప్పున మంజూరు చేస్తే మొత్తం 553 రైస్ మిల్లులను నిర్మించి వారికి అందించాల్సి ఉ ంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో 4.37 లక్షల స్వయం సహాయక సంఘాలు ఉండగా.. వాటిలో సభ్యులుగా 47.40 లక్షల మంది మహిళలు ఉన్నారు. అన్ని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలంటే ఒక్కో ఒక్కోరై?సమిల్లుకు దాదాపు రూ. 3.50 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇందుకు మెషినరీ మన దగ్గరే లభిస్తుంది. గంటకు 4 మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న మెషీన్లు కొనుగోలు, వాటిని మిల్లులలో బిగించి అంతా సిద్ధం చేయడానికి రూ. 1.10 కోట్ల వరకు అవుతుంది. వీటికి అదనంగా మట్టిపెళ్లలు, బెరుకులను వేర్వేరు చేసి తొలగించే యంత్రాలను కల్పించడానికి మరో రూ.75 లక్షలు వెచ్చించాలి. భవన నిర్మాణం, మెషీన్లు, విద్యుత్, నీటి సరఫరా, ఇతర అన్ని సదుపాయాలతో కలుపుకుంటే ఒక్కో రైస్ మిల్లుకు రూ.3.50 కోట్ల వరకు అవుతుందని అంచనా వేశారు. ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు నిర్మించి ఇస్తామని మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో 553 మండల మహిళా సమాఖ్యలు ఉన్నాయి.స్థలాన్ని



ఉచితంగా ఇవ్వడంతో పాటు నిధులను బ్యాంకు రుణాల ద్వారా సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా రైస్ మిల్లులు నిర్వహించే వ్యాపారవేత్తలు నాబార్డ్ నుంచి రుణాలు తీసుకుంటారు. ఇందుకోసం ఆస్తులు తనఖా పెట్టాల్సి ఉంటుంది. అయితే, మహిళా సంఘాలకు ఆ అవసరం ఉండదని, ప్రభుత్వమే మహిళలకు, బ్యాంకులకు మధ్యవర్తిగా వ్యవహరించడంతో పాటు గ్యారెంటీ కూడా ఇస్తుందట. రైస్ మిల్లుల విషయంలో.. ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాలు, ఆయా పథకాల్లో చురుగ్గా పాల్గొంటున్న మహిళా సంఘాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోందట.

# కోతులు బాబోయ్... కోతులు

కరీంనగర్ : శతమర్కటం-పితలాటకం. కోతుల యుద్ధం మనుషుల చావుకొచ్చింది. మనుషులకే కాదు మర్కటాలకు కూడా గట్టు పంచాయితీలు ఉంటాయి. నేను లోకల్ అంటూ అవి యుద్ధానికి దిగితే ఎట్టా ఉంటాదో తెలుసా? ఓ చిన్న పల్లె సాక్షిగా వేలాది కోతులు సరిహద్దు పంచాయితీపై బస్తీ మే సవాల్ అన్నాయి. ఆ యుద్ధం చూసిన ఊరు గజగజలాడిపోయింది.రెండు దేశాల మధ్య యుద్ధం కాదు. రెండు ఏరియాల కోతులు ఒకే చోట చేరితే ఊరంతా పీకి పందిరేశాయి. మా ఏరియాలోకి వస్తారా అంటూ కొత్త కోతులపై పాత కోతుల దండు దాడి చేసింది. ఈ ఈ వానర దండుయాత్రతో ఊరంతా రణరంగంగా మారింది. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్కేపల్లిలో కోతులు యుద్దానికి దిగాయి. వందలాది కోతులు.. రెండు గ్రూపులుగా సమరమే అంటూ నానా విధ్వంసం సృష్టించాయి.వెన్కేపల్లి గ్రామంలో ఆల్రెడీ ఓ పెద్ద కోతుల గుంపు తిష్ట వేసి గ్రామస్తులను కాల్చుకు తింటోంది. వాటికి పోటీగా, అక్కడి ఆహారంలో వాటా కోసం మరో పెద్ద కోతుల గుంపు వెన్కేపల్లికి వచ్చింది. దీంతో లోకల్ కోతులు, నాన్ లోకల్ కోతుల గుంపుల మధ్య అతి భీకర యుద్ధం జరిగింది. ఒకదాన్ని ఒకటి రక్కుతూ, కోరలతో పీకుతూ, మంకీస్ గ్యాంగ్ వార్‌కి తెర తీశాయి. అవి యుద్ధం చేయడమే కాకుండా, ఇళ్లల్లోని సామాన్లను చిందరవందర చేసి పారేశాయి.మనుషుల మధ్యే కాదు.. మర్కటాల మధ్య కూడా ప్రాంతీయ ద్వేషాలు.. లోకల్, నాన్ లోకల్ పంచాయితీలు ఎలా ఉంటాయో ఈ సంఘటనను చూస్తే అర్థమవుతుం దంటున్నారు గ్రామస్తులు. ఒక ప్రాంతపు కోతులు మరో ప్రాంతంలో ఆకలి దాడి చేస్తే, అక్కడి కోతులు తిరగబడ్డాయి. కోతుల గోల అండ్ భీకర యుద్ధం చూసి ఊరంతా షాక్ అయింది. వేలాది కోతులు రెండు వర్గాలుగా యుద్ధం చేస్తుంటే, గ్రామస్తులు తలుపులు వేసుకుని ఇళ్లలో దాక్కున్నారు. కాలు బయటపెట్టే సాహసం చేయలేకపోయారు. కనిపిస్తే కరిచివేత అన్నట్లు కోతులు పెట్టిన కర్ఫ్యూతో, 2 గంటల పాటు ఊరి జనం ఇళ్లకే పరిమితమయ్యారు. 2 గంటల వార్ తర్వాత, రెండు గ్రూపులు యుద్ధ విరమణ ప్రకటించడంతో ఊరంతా ఊపిరి పీల్చుకుంది. ఇలా వేలాది కోతులు ఊరి మీద పడితే, తాము ఊళ్లో ఉండే పరిస్థితి లేదని వాపోతున్నారు గ్రామస్తులు. కోతుల బెడదను తొలగించాలని అధికారులను వేడుకుంటున్నారు. ఈ మంకీస్ గ్యాంగ్ వార్ చూసి గ్రామస్తులు షాక్ తిన్నారు. ఇలాంటి సంఘటన రియల్ లైఫ్‌లోనే కాదు, సినిమాల్లో కూడా చూడలేదంటున్నారు.

కోతుల దాడులను అరికట్టకపోతే, తామే ఊరు ఖాళీ చేసే పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. అడవిలో ఉండాల్సిన కోతులు ఇప్పుడు గ్రానైట్ క్వారీల కారణంగా కోతులు అడవిని వీడి జనసంచారంలో చేరిపోయాయి. అవి అడవిని విడిచి చాలా ఏళ్లు గడిచింది. ఇక్కడ హంగామా చేస్తున్నాయి. గ్రూపులుగా విడిపోయి గొడవలకు దిగుతున్నాయి. రెండు గ్రూపులు కలిస్తే కిష్కింధ కాండను తలపిస్తోంది. పొరపాటున వాటిని నివారించే ప్రయత్నం చేశామో వెంటపడి మరీ పరుగెత్తిస్తున్నాయి. ఈ సమస్య ప్రతీ గ్రామంలో ఉంది.

## మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమం ప్రారంభం

అదిలాబాద్ : ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలైనా, సంఘ వ్యతిరేక కార్యకలాపాలైనా సమాచారం అందించవచ్చు, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉ ంచబడతాయి.నేరుగా ఫిర్యాదు చేయలేనివారు, సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు వాట్సప్ మెసేజ్ రూపంలో ఫిర్యాదు. సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ ఫోన్ వినియోగం యువత చేతుల్లోకి మరింత అందుబాటులోకి రావడం వల్ల, జిల్లా అధికారులను సులువుగా సంప్రదించాలని వినుత్త ఆలోచనతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలకు మరింత చేరువ కావాలని ఉద్దేశంతో మెసేజ్ యువర్ ఎస్పి పేరుతో నూతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణ నే ధ్యేయంగా, జిల్లా ప్రజలకు మరింత వేగవంతమైన పారదర్శకమైన సేవలను అందించాలని ఈ మెసేజ్ యువర్ ఎస్పి. కార్యక్రమం. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు, సుదూర ప్రాంతాలలో ఉన్న ప్రజలు, ఎలాంటి సమస్యలున్న, ఎలాంటి సమాచారాన్ని అందించాలన్న జిల్లా ఎస్పీ నేరుగా సమాచారాన్ని అందించవచ్చు.

## యువకులు క్రీడల్లో రాణించాలి

కౌతాళం : యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడల్లో ఆడటం ఆరోగ్యంగా ఉంటారని క్రీడలో రాణించి రాష్ట్రస్థాయిలో గ్రామ పేరును తీసుకురావాలని వైసిపి నాయకులు నాగేష్ రెడ్డి కోరారు.శ్రీ రామనవమి సందర్భంగా మండలంలోని బదినేహాల్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి, సులేకేరి గ్రామ సమీపంలో వెలసిన శ్రీబుడుముల దొడ్డి ఆంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా సాగింది. గ్రామ జాతర రథోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం జరిగింది. 15 రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. దాదాపు 40 టీంలు పాల్గొనగా అంతిమంగా బదినేహాల్ జట్టు మొదటి స్థానం గెలుపొందారు. రెండో స్థానం విజేతగా బల్లకల్ జట్టు గెలుపొందింది. బదినేహాల్ మొదటి విజేతకు విరుపాక్షి రెడ్డి తరఫున 30000 బహుమతి ఇవ్వడం జరిగింది. బల్లెకల్ జట్టుకు రెండవ బహుమతి తరపున 20వేల రూపాయలు బి. నాగేష్ రెడ్డి ఇవ్వడం జరిగింది.

# తెలంగాణలో ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్

హైదరాబాద్ : తెలంగాణలో రిజిస్ట్రేషన్ లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ఇప్పటికే ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలు అయిన ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయనున్నారు. 10వ తేదీ నుంచి 22 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కొత్త విధానం తీసుకొస్తారు. తెలంగాణవ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించేందు లేటెస్ట్ టెక్నాలజీ విరివిగా వాడుకోవడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్‌లను అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇప్పటికే ఆ వ్యవస్థపై అనేక ఆరోపణలు ఉన్నందున వాటిని తొలగించి ప్రజలకు పారదర్శక సేవలు అందేందుకు ఆ విధానం తీసుకొస్తోంది. ఈ మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మేరకు ఈ కీలక ప్రకటన చేశారు. ఇప్పటి వరకు సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చాలా సమయం వృథా అవుతూ వస్తోంది. ముందుగా దీన్ని తగ్గించేందుకు ప్రభుత్వనం స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి తీసుకువస్తోంది. దీని వల్ల గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే ప్రక్రియ పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్



కార్యాలయాలు ఉన్నాయి. ముందుగా కేవలం 22 ఆఫీసుల్లో మాత్రమే ఈ విధానం ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్టు ప్రకటించారు.

స్లాట్‌బుకింగ్ అమల్లోకి వచ్చే సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లు

హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి సంగారెడ్డి జిల్లా సదాశివపేట

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్ రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్ పెద్దపల్లి జిల్లా రామగుండం ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం, మేడ్చల్, మహబూబ్ నగర్, జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం వస్తుంటాయి. దీని వల్లే ఎక్కువ సమయం వృథా అవుతుంది. దీన్ని నివారించేందుకు స్లాట్ బుకింగ్ ప్రక్రియ అమల్లోకి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. దీని వల్ల ఏ సమయంలో స్లాట్ తీసుకుంటే ఆ టైంకు వచ్చే వెసులుబాటు ఉంటుందని అంటున్నారు. రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించి ఈ విధానం అమల్లోకి తెస్తున్నారు. ప్రజలు నేరుగా వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు మంత్రి పొంగులేటి. స్లాట్ బుక్ చేసుకోనివారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాల్లో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారు. నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్దతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు. పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి, 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాల్లో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామన్నారు మంత్రి. ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బందిని నియమించామ న్నారు. దీనివలన కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉ ంటాయని తెలిపారు.స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని ఈక్వల్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట ? సరూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేసినట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్‌లో ఒక మాడ్యూల్‌ని ప్రవేశపెట్టామని మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని ఇది కూడా ఐచ్ఛికమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజుపైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు మరియు సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వలన ప్రజల సమయం వృథా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడుతున్నామని ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుంచి ఎక్కువగా వస్తున్నాయని, దీన్ని నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదే విధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22కి సవరణ చేస్తూ సెక్షన్ 22-బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



గజ్వేల్ నియోజకవర్గం:10 ఏప్రిల్
( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గుర్రాల యాదగిరి గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

వారితో పాటు చెక్కల నర్సింలు, చెక్కల రాములు, అరకాల స్వామి, బాలనర్సు, కొట్టాల మహేష్, తదితరులు వున్నారు.

## లింగనేని దొడ్డిలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు

తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని లింగనేనిదొడ్డి గ్రామంలో స్థానికంగా ఉన్న ఆర్డిటి స్కూల్ నందు స్కూల్ సిబిటి వీరాంజినేయులు ఆధ్వర్యంలో గ్రామ సిడీసి సభ్యులు రామాంజినేయులు నేతృత్వంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపక నిర్వాహకులు కీర్తి శేషులు దివంగత మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సిడిసి సభ్యులు రామాంజినేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత వెనుకబడిన ప్రాంతం రాయలసీమ,ఈ ప్రాంతంలోని ప్రజలకు వర్షాలు లేక పంటలు పండక ఈ ప్రాంతపు ప్రజలను కరువు నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది. ఇలాంటి కరువు నేలకు ఎక్కడో విదేశాల్లోని నుంచి వచ్చి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కరువు నేల ప్రజలకు అపన్నహస్తం అందించిన మహనీయుడు స్వర్గీయ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని, ఆయన ఆధ్వర్యంలో ఆర్డీటి సంస్థను నెలకొల్పి పేద ప్రజల అభ్యున్నతికి పేద ప్రజల పిల్లల అభివృద్ధికి కృషి చేసి అట్టడుగున ఉన్న వర్గాల వారికి ఉచితంగా ఇళ్లు నిర్మించి,ఉచితంగా భూమి డెవలప్మెంట్ పనులు నిర్వహించి,పేద ప్రజల పిల్లల ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించి ఆర్డిటీ సంస్థ ద్వారా మంచి మంచి చదువులు చదివించి పేద పిల్లల అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప మేధావి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని,ఆయన చేసిన మేలు వలనే పేద ప్రజలు మంచి అభివృద్ధిలో కొనసాగుతున్నారని ఆయన పేదలకు చేసిన సేవలు ఎన్నటికీ వరువబోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగనేనిదొడ్డి ఆర్డిటీ సిడిసి సభ్యులు రవి,రాజు,పుల్లయ్య, సురేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ను సన్మానించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు



ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజులు ను గురువారం స్థానిక మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు మండల విద్యా వనరుల కేంద్రంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు కుసుల కంటి సాయిలు, సోఫియా, సంగీత, అంబవ్వ, మంజు, రమేష్, బాలమణి, ఇంద్ర పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- గజ్వేల్, రాయపోలులో జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ**

**- తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్**

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 10. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి హామీలను అమలు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్



ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్ అన్నారు. గురువారం రాయపోల్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ ఈ సమ్మేళనంలో రూపొందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి ఫోటో, వీడియో, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, జర్నలిస్ట్ నాయకులు ఆనంద్ రావు, చంద్రకాంత్ రెడ్డి,ప్రవీణ్, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు మన్నె గణేష్, కొంగరి శ్రీనివాస్, ఉషనగళ్ళ నర్సింలు, ఇంద్రకరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం భాజపా తోనే సాధ్యం

**ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటన్నీ అందజేస్తున్న భాజపా నేతలు**



గజ్వేల్ నియోజకవర్గం: 10 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)భారతమాత ముద్దుబిడ్డ భారత ప్రధాని నరేంద్ర మోడీ యొక్క చిత్రపటన్ని గజ్వేల్ నియోజకవర్గం లోని ములుగు మండలం లొ బైలాంపూర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజు కు అందజేశారు. అలాగే రేషన్ షాపులో మోడీ చిత్రపటం అందజేసి గరిబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సన్న బియ్యం పథకం గురించి లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా నాయకులు పల్లె రమేష్ యాదవ్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు స్వామి గౌడ్ మండల సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి సర్ది కృష్ణారెడ్డి బూత్ అధ్యక్షులు కనకయ్య యాదవ్ మల్లేష్ గౌడ్ వెంకట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి నందా రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ

**- 284వ రోజుకు చేరుకున్న అల్పాహార పంపిణీ**

గజ్వేల్:10 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని డాక్యుమెంటరీ వీడియో డైరెక్టర్ అశ్విని అన్నారు.గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ నాలుగో సంవత్సరం 284వ రోజుకు చేరుకుంది, గురువారం స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో గుడాల రాధాకృష్ణ సౌజన్యంతో అల్పాహారంతో పాటు, బ్రెడ్, అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టార్ హెల్త్ డాక్యుమెంటరీ వీడియో డైరెక్టర్ అశ్విని, నరేందర్ సింగ్, హరి, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, నిరుపేదలకు అండగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, లయన్ సంజయ్ గుప్తా,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**- పాల్గొన్న ఆర్డీవో, ఏఎంసి చైర్పర్సన్, సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు**







ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఆర్డిఓ, ఏఎంసీ చైర్పర్సన్, సొసైటీ చైర్మన్ లు, డైరెక్టర్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటుచేసిన లక్ష్మీదేవి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి పిపి సెంటర్లను ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని శివ్వాపూర్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిపి సెంటర్ను ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ సాయిలు వ్యవసాయ విస్తీర్ణ అధికారి ముఖిద్, ఐకెపి సీఏ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అలాగే తిమ్మారెడ్డి లో ఏర్పాటు చేసిన పీపీ సెంటర్ ను ఆర్డిఓ మన్నె ప్రభాకర్, ఏఎంసీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, ఆజామాబాద్ సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు, తదితరులతో కలిసి ప్రారంభించారు. అలాగే ఏఎంసీ మార్కెట్ కమిటీలో చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు తదితరులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని మాశ్చర్ వచ్చేవరకు ఆరబెట్టాలని, తర్వాతే కాంటా చేయబడు తుందని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసే పరిస్థితులు ఉండడంతో రైతులు ధాన్యాన్ని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్లు శంకరయ్య, గంగారెడ్డి, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, అలీ పాషా, వెల్లుట్ల సొసైటీ చైర్మన్ సాయిలు, డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ముఖీద్, రాజా గౌడ్, ఐకెపి సీఏ శ్రీనివాస్, డైరెక్టర్లు సాయిలు, ప్రకాష్, సుఖేందర్ రెడ్డి, నాగం గోపికృష్ణ, మర్రి సూర్య ప్రకాష్, పార్దె నారాయణ, సొసైటీ సీఈవో విశ్వనాథం, సొసైటీ సిబ్బంది సత్యనారాయణ, మల్లేష్, శివ్వాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభం శంకర్, పల్లె నాగరాజు, ధన్నారం భూమయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు, ఆయా గ్రామాల రైతులు, సెంటర్ల ఇన్చార్జ్ లు పాల్గొన్నారు.

## ఎచ్ఆర్సిఎస్ ఇండియా ఘనంగా వెబ్సైట్ ప్రారంభం

**- ముఖ్య అతిథిగా హాజరైన ఏ.వి. రంగనాథ్**





ఎల్బీ.నగర్, ఏప్రిల్10(ప్రజా కలం):

ఎల్బీనగర్ లోని బీవీకే మల్టీప్లెక్స్ పక్కన హెచ్ఆర్సీఎస్ ఇండియా డాట్ కామ్ ది ప్రాపర్టీ మ్యాచ్ మేక్స్ కి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ హెచ్.ఆర్.సి.ఎస్ సీఈవో హర్షవర్ధన్ రెడ్డితో కలిసి ఎచ్ఆర్సిఎస్.కామ్ వెబ్సైటు ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ. వి. రంగనాథ్ మాట్లాడుతూ.. ముందుగా ఈ యొక్క వెబ్సైట్ ని ఏర్పాటు చేసిన హర్షవర్ధన్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రియల్ ఎస్టేట్ స్తబ్దత ఫీల్డ్ లెవెల్ ఎంక్వయిరీ మొదటి ప్రాధాన్యత అన్నారు.

ఏదైనా స్థలం కొనేటప్పుడు ఒకటికి పది సార్లు లీగల్ గా చూసుకుని ముందుకు సాగాలన్నారు. ఒక దగ్గర పర్మిషన్ తీసుకుని ఇంకో దగ్గర నిర్మాణం చేపట్టే ఆ క్రమ నిర్మాణదారులు ఎక్కువయ్యారని అందుకని ఏదైనా ప్రాపర్టీ తీసుకునే ముందు ఆలోచించి అడుగేయాలని సలహా ఇచ్చారు. ప్రాపర్టీ కొనుగోలుదారుల మేలుకై మరికొన్ని రోజులలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమ కట్టడాలను రూపుమాపేందుకు పనిచేసే ప్రతి వారికి తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం సీఈఓ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మధ్యన హైడ్రా కూల్చివేతలు జరిగిన కట్టడాలకు కూడా బ్యాంక్స్ ను మేనేజ్ చేసుకుని లోన్స్ ఇస్తున్నారని అన్నారు. మనం తీసుకొనే ప్రాపర్టీ 80 శాతం లోనుకు వెళ్లాల్సి వస్తుందని నెలనెలా ఈఎంఐ కట్టింది పోగా మిగిలిన దానిపై కుటుంబం మొత్తం ఆధారపడువాల్సి వస్తుందని అలాంటి ప్రాపర్టీ కొన్నాక లీగల్ గా ప్రాబ్లం వస్తే చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని ఇలాంటివి రాకుండా ఉండేందుకు వారిని నేరుగా కానీ వెబ్సైటు ద్వారా గాని సంప్రదిస్తే టాప్ 5 బ్యాంక్స్ నుంచి కంపేరిజన్ ఇస్తామని తెలిపారు. ఏ బ్యాంకులో ఎంత ఎలిజిబిలిటీ ఎంత రేట్ అఫ్ ఇంట్రెస్ట్ వస్తుందో చెప్పడమే కాకా మీరు తీసుకునే ప్రాపర్టీ లీగల్ గా సరైందా కాదా అని ప్రాథమికంగా నిర్ధారిస్తామని, ఇదంతా ఫ్రీ సర్వీస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ హెడ్ కోవెల , ఎంప్లాయిస్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గండి మాసానిపేట లో కురిసిన వడగళ్ల వాన...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండి మాసానిపేటలో గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. మున్సిపల్ పరిధిలోని గండి మాసానిపేట, తిమ్మాపూర్, తదితర గ్రామాల్లో వడగళ్ల వాన కురిసినట్లు రైతులు తెలిపారు. ఈ వాన వల్ల రైతులు పండించిన వరి పంట కొన్ని చోట్ల నేల వాడడంతో పాటు, వడ్ల గింజలు రాలిపోయి నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. చేతికొచ్చిన పంట కళ్ళముందే రాలి నేలపాలు కావడంతో రైతులు తీవ్ర ఆందోళన కు గురయ్యారు. మరికొన్నిచోట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు



ఆరబెట్టిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. వర్షం రాకుండా ముందే పసిగట్టిన మరికొందరు రైతులు తమ వరి ధాన్యాన్ని వర్షం బారి నుండి కాపాడుకునేందుకు టార్పాలిన్లు కప్పి ఉంచారు.

## అంబేద్కర్ సేన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గా భరత్ కుమార్ చారి



మల్కాజిగిరి,ఏప్రిల్ 10 (ప్రజాకలం ప్రతినిధి) అంబేద్కర్ సేన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గా పుల్లూరు భరత్ కుమార్ చారి ను ఆల్ ఇండియా సెక్రెటరీ అంబేద్కర్ సేన రెడ్డిమల్ల శ్రీనివాస్ నియమించినట్లు భరత్ కుమార్ చారి తెలిపారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ చారి మాట్లాడుతూ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ గా నియమించినందుకు రాష్ట్ర కార్యదర్శి ధన్యవాదాలు తెలుపుతున్నానని నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు అంబేద్కర్ సేన యొక్క పేరును నిలిపేందుకు నా వంతు కృషి ఉంటుందని పేర్కొన్నారు. కమిటీ సూచనల మేరకు ముందుకు వెళ్తానని చెప్పారు.

## గర్భిణీ స్త్రీలకు వెయ్యి రోజులపై అవగాహన కార్యక్రమం

గజ్వేల్:10 ఏప్రిల్ 2025 (ప్రజా కలం ప్రతినిధి)

పోషణ పాక్వాడ లో భాగంగా మూడవ రోజు గజ్వేల్ మండల అహ్మదిపూర్ సెక్టార్ సిగాటం రెండవ అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు గురువారం నాడు మొదటి వెయ్యి రోజుల పై , హ్యాండ్ వాష్ అవగాహన కార్యక్రమం, ఆర్ బి ఎస్ కే కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సరిత హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారము తీసుకోవాలని తనకు పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు ఉన్న సమయాన్ని మొదటి వెయ్యి రోజులుగా పిలుస్తారని అన్నారు. ఈ సమయంలో తీసుకోవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారము గురించి వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని ఆరు నెలలు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ పి.కిరణ్ పాల్గొని మాట్లాడుతూ బిడ్డ జీవితం ఆరోగ్యంగా ఉండాలంటే మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ భవానీ ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ ఫాతిమా, భవానీ అంగన్వాడీ టీచర్లు మంజులత, అంభమ్మ, ఆశవర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.



## ప్రతీ నియోజకవర్గంలో రూ.20 లక్షల చేపల మార్కెట్లు నిర్మించాలి

**మత్స్య మిత్ర మహిళ గ్రూపులను పునరుద్దరించాలి - ఎన్ సి డి సి, స్కీమ్ ని కొనసాగించాలి**

**90 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు రుణాలు ఇవ్వాలి - కోహెడలో హెూల్ సెల్ రిటైల్ చేపల మార్కెట్ పనులు వెంటనే ప్రారంబించాలి**

**దేశ వ్యాప్తంగా సంతకాల సేకరణోద్యమం - టి ఎం కె ఎం కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా పిలుపు**



శంషాబాద్, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

తెలంగాణ ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా 2025-26 సంవత్సరానికి గాను జలవనరులలో, చెరువులు కుంటల్లో 100% రాయితీ పై ఉచిత చేప పిల్లల పంపిణికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపు స్పష్టంగా ప్రకటించకపోవడాన్ని తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం త్రీవంగ ఖండిస్తుందని గోరెంకల నర్సింహ్మా అన్నారు. శంషాబాద్ మండల నర్కుడ గ్రామంలో ముదిరాజ్ మత్స్యకార మహిళల సమావేశం ఎన్ సి డి సి, స్కీమ్ మహిళా విభాగం జిల్లా కో కన్వీనర్ నీరటి అనురాధ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంతకాల సేకరణోద్యమం ప్రారంబించి రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మత్స్య సొసైటీ చెరువుకుంటల్లో కావాల్సినంత చేప రొయ్య పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడానికి సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ఈ ఏడాది బడ్జెట్ ను సవరించి మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి 5 వేల కోట్లు రూ, కేటాయించాలని,కోహెడ లో అవుటర్ రింగ్ రోడ్ ప్రక్కన గత ప్రభుత్వం 10 ఎకరాల స్థలం కేటాయించిందని మార్కెట్ నిర్మాణం కోసం 47 కోట్ల రూ,,బడ్జెట్ కేటాయించినప్పటికీ పనులు మాత్రం ప్రారంభించకపోడం శోచనీయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ %ఊ% రాజకీయ బడా బాబుల నుండి చెరువు లు కుంటలను రక్షించాలని,మత్స్య మిత్ర మహిళా గ్రూపులను పునరుద్ధరించాలని వాటి అభివృద్ధి కోసం ప్రతి మహిళా సోసైటికి 10 లక్షల రూ,, ఆర్థిక సహాయం చేయాలని,సహజంగా మరణించిన మత్స్యకారులకు 10 ఇన్సూరెన్స్, లక్షల ఎక్స్ గ్రేషియో, ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ మే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్య సహకార సంఘాలు చేపల మార్కెట్లలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు అధ్యయనం చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మే 15 న జాతీయ డిమాండ్స్ డే సందర్భంగా ఇంద్రపార్క వద్ద మత్స్యకారులతో మహా ధర్నా నిర్వహిస్తున్నామని అందుకే మండల జిల్లా స్థాయిలో ఆందోళన చేస్తూ సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్, మత్స్య మహిళా ఆర్గనైజింగ్ కమిటీ జిల్లా కో కన్వీనర్ నీరటి అనురాధ నీరటి జ్యోతి,మాధవి,సరస్వతి లక్ష్మీ,లతిక, తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ ఫౌండేషన్ లో అనాధ ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేసిన మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి





మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా నియోజకవర్గం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్ఫూర్తి తో హయత్ నగర్ లో సుధీర్ ఫౌండేషన్ లో అనాధ ఆశ్రమం లో పిల్లల కు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాధల కు సేవ చెయ్యడం లో ఎంతో సంతోషం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ బొక్క భుపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకూరు ప్రశాంత్ కుమార్,బుసరామోని మల్లేష్, అల్వవాలా మహేందర్ మస్తాన్ ముకేశ్, డిల్లి వెంకటేష్ లక్ష్మి కాంత్ రెడ్డి దయ్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్పేట్ మున్సిపల్ శేషాద్రి నగర్ కాలనీ రోడ్లకు విముక్తి

### - బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



బాలాపూర్, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

గత ఐదు సంవత్సరాలుగా మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రా రెడ్డి హామీలు ఇచ్చి నెరవేర్చకుండా వెళ్లిపోయారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ వచ్చాక గత ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చకుండా వెళ్లిపోయిన వాటిని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ శేషాద్రి నగర్ కాలనీలో రోడ్లపై కంకర వేసి వదిలేశారు. సంవత్సరం కాలం పాటు ఆ రోడ్లపై ద్విచక్ర వాహనాలు జారిపడి ఎంతోమంది గాయాలయ్యాయి కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడ్డారని ఎన్నోసార్లు అధికారులకు నాయకులకు మొరపెట్టుకున్నా పనులు కాలేదు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి సహకారంతో మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పనులు జరిగేలా చూశారు. కమిషనర్ సరస్వతి తో మాట్లాడి సమస్య దృష్టికి తీసుకెళ్లి ఈరోజు నాలుగు రోడ్లకు విముక్తి కల్పించడం జరిగిందని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భూత్ స్థాయి సిబ్బంది సిద్ధంగా ఉండాలి

- పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలి
- రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మీర్పేట్ ఇన్చార్జి నందకిషోర్
- బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్

బాలాపూర్, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భూత్ స్థాయి సిబ్బంది సిద్ధంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మీర్పేట్ ఇన్చార్జి నందకిషోర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముఖేష్ ముదిరాజ్, ఆధ్వర్యంలో మీర్పేట్ కార్పొరేషన్ లో క్రియాశీలక సభ్యత్వం చేశారు. సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మీర్పేట్ ఇన్చార్జి నందకిషోర్ రావడం జరిగింది. ఇన్చార్జి నందకిషోర్ మాట్లాడుతూ ఎన్నికల పరంగా సంస్థగతంగా బిజెపి అభివృద్ధి భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన పరివర్తనం నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి నేతృత్వంలో 10 సంవత్సరాలలో వికసిత్ భారత దిశగా ప్రయాణం కార్పొరేషన్ లో ప్రతి బూత్ లలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఇంటికి చేరేవేయాలని ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను చెప్పి ప్రభుత్వంలోకి వచ్చిన అవి అమలు కానీ తీరుపై ప్రజలకు వివరిస్తూ ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన బూత్ స్తాయి నుండి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి గారు మీర్పేట్ మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్గ్, ముత్తంగి కరుణానిధి, జిల్లా మహిళా నాయకురాలు లత, మాజీ కార్పొరేటర్లు ఏ బీమ్ రాజు, గౌరీ శంకర్, ప్రవీణ్,జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, కిషోర్, గడ్డం జగన్,యాదగిరి యాదవ్, దృసాని తిరుపతిరెడ్డి, జిల్లా బీజేవైఎం నాయకులు రాఘవేందర్,నాగరాజు, శ్రీను నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి ఆవుల సత్తయ్య , విక్కీ సాగర్, సిద్దల శ్రీనివాస్, శ్యాంసుందర్, కాశీరామ్ యాదవ్ జగన్ ముదిరాజ్ గోపీనాథ్ చారి, సుధాకర్ నేత, భారత్ సింహ,వరుణ్ ,మల్లికార్జున్, శ్రీనివాస్ నాయక్,రవికుమార్ ,ప్రదీప్ ,రవీందర్. ప్రమోద్ ,గోపాల్, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లు వాహనం నడిపితే గార్డియన్స్ బాధ్యులే

### - నార్త్ జోన్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్









కంటోన్మెంట్: ఏప్రిల్ 11: ప్రజా కలం ప్రతినిధి

నియమాలను ఉల్లంఘించి వాహనము నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు హెచ్చరించారు.ట్రాఫిక్ అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా మైనర్లు వాహనాలు నడపడం పై ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. నార్త్ జోన్ పరిధిలో 109 కేసు లు నమోదైనట్లు ఆయన వెల్లడించారు. వీరిలో మైనర్లు అత్యధికంగా ఉన్నారని స్పష్టం చేశారు. మైనర్లు వాహనము నడిపితే వారి తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోటారు వాహన చట్టం 1988 సెక్షన్ 180 ప్రకారం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినందు కాను వెయ్యి రూపాయల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష, లేదా ఈ రెండు కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. సెక్షన్ 181 ప్రకారం డ్రైవింగ్ చేసే చోదకుడికి వయసున్న నరిపోకపోతే 500 రూపాయల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది సెక్షన్ 207 ప్రకారం వాహనానికి రిజిస్ట్రేషన్ లేదా పర్మిట్ లేకుండా నడిపితే ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఇక మైనర్లు తప్పు చేస్తే సెక్షన్ 199a 2019 ప్రకారం వాహన రిజిస్ట్రేషన్ 12 నెలల పాటు రద్దు అవుతుందని, ఆ వాహన చోదకుడికి 25 ఏళ్లు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం లేదన్నారు. మైనర్లు వాహనాలను నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని ఆయన తెలిపారు. మైనర్ల తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం చట్టాల పై అవగాహన కల్పించారు. చట్టాన్ని గౌరవిద్దాం, నియమాలకు లోబడి వాహనాలు నడుపుదాం అంటూ తల్లిదండ్రులతో కలిసి ప్రతిజ్ఞ పూనారు. నార్త్ జోన్ పరిధిలోని బోయిన్పల్లి లో పోలీసు స్టేషన్ పరిధి 17, తిరుమలగిరిలో 19, మరేడ్ పల్లిలో23, బేగంపేటలో 24,గోపాలపురంలో 9, మహంకాళీ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 కేసులు నమోదైనట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ట్రాఫిక్ సీఐ మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్



కందుకూరు, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

రాజ్యాంగాన్ని అడుగడుగు నా మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తుందని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్ అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండలం సరస్వతిగూడ, అగర్మయగూడ, తిమ్మాపూర్,జబ్బర్గుడ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, జెడ్పి ఫ్లోర్ లీడర్ మాజీ ఏనుగు జంగారెడ్డి,కందుకూర్ మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, కందుకూరు మండల్ ఇంచార్జి పెంటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోందని అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ గారిని అవమానించడం అని దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం తో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ,కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత దేశం బలమైన రాజ్యంగా విలువలతో కూడిన అభివృద్ధి చెందిన దేశం భారత దేశం అని అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం,సౌభ్రతుత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిపై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొడపు వెంకటేష్ గౌడ్, నాయకులు అందుగుల సత్యనారాయణ, అఫ్జల్ బేగ్, సరికొండ జగన్ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్ సయ్యద్ అజీజ్, సులేమాన్, దంతోజు నర్సింహా చారి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అండెకర్ సురేందర్, పల్స శ్రీనివాస్ మహేందర్, మంద సాయిలు ఆదిమూలం శ్రీకాంత్, వరికుప్పల బాబు,బుక్క పాండు రంగారెడ్డి,గాదె కుమార్,మిగడ శేఖర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



బాలాపూర్, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు పిలుపుమేరకు మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం బాలాపూర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై మాట్లాడుతూ 370 ఆర్టికల్స్ రద్దు మైనార్టీలకు సంబంధించిన చట్టాలను సవరణ లాంటి విషయాలలో అందరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ఏకపక్షంగా చట్టాలు చేస్తూ మైనార్టీలను అభద్రతా భావానికి గురి చేస్తున్నారు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు అని చెప్పి బిజెపి ప్రభుత్వం వచ్చి పది సంవత్సరాల కాలంలో కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారు మోడీ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు దేశంలో స్వేచ్ఛ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి నిర్బంధలకు గురి చేస్తున్నారు మరియు సిబిఐ ఈడి ఎలక్షన్ కమిషన్ తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేసుకుంటూ ప్రతిపక్షానను లొంగదీయడానికి వీటిని వాడుతున్నారు మోడీ ప్రభుత్వం ఇకనైనా వారు చేసే విధానాలు మార్చుకోవాలని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు అనుకూలంగా పరిపాలన చేయాలని వారు ఇష్టమొచ్చినట్టు ప్రజాస్వామ్యాన్ని వాడుకుంటే చూస్తూ ఊరుకోమని రవీంద్ర చారి గారు హెచ్చరించినారు దళితులు ఆదివాసులు బలహీనులపై దాడులు మహిళలపై లైంగిక దాడులు మైనార్టీలపై దాడులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో కీలుబొమ్మై దేశ సారోభావాన్ని మంట కలుపుతున్నాడు దేశంలోని సహజ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేటర్లకు ధారాధత్వం చేస్తున్నారు. రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు కనీసం మద్దతు ధర గ్యారెంటీ చట్టంలో తీసుకొని రాకుండా వ్యవసాయ రంగాన్ని కార్పోరేటర్లకు కట్టబెడుతున్నారు జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొని రైతులను కూలీలుగా మార్చాలని చూస్తున్నారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు అనుకూలంగా పరిపాలన చేయాలని ప్రభుత్వం చేసే పనుల్లో మార్పు అనేది రాకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. బాలాపూర్ మండల కార్యదర్శి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మహిళల పట్ల రైతుల పట్ల మైనార్టీల పట్ల అవలంబిస్తున్న విధానాలు దేశానికి మంచిది కాదని అన్నదమ్ముల లాగా కలిసి ఉన్న ఈ భారతదేశాన్ని చిన్నాభిన్నం చేయాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి పరిపాలించాలని చూస్తుందని ప్రభుత్వానికి అది మంచిది కాదని ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం వెళ్లాలని అలాకాకుండా మా ఇష్టం వచ్చినట్టు మేము చేస్తామంటే భారత కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించి మోడీ విధానాలు దేశానికి పెనుముప్పని మీ విధానాలు మార్చుకోవాలని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో లేబర్ శాఖ కార్యదర్శి పిచిరాజు బాలాపూర్ మండల గిరిజన సమైక్య కార్యదర్శి చిత్ర నాయక్,రైతు సంఘం నాయకులు జాజర్ల అంజయ్య, భారత జాతీయ మహిళా కార్యదర్శి బండ యాదమ్మ కురుమ,శేఖర్ యాదవ్, బాబు, నరసింహ, కృష్ణ, మహిళా కామ్రేడ్ సీతమ్మ ఇంద్రనగర్ కామ్రేడ్స్ పార్వతి సబిత జ్యోతి నరసమ్మ జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ క్యాంప్ లో భాగంగా ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం






ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక హాజీపూర్ తండాలో ఎన్ఎస్ఎస్ క్యాంపు లో భాగంగా గురువారం ఇంగ్లీష్ కంప్యూటర్ సైన్స్ ఉపయోగాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ చంద్రకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలోని ప్రాథమిక పాఠశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంగ్లీష్ అండ్ కంప్యూటర్ సైన్స్ ఉపయోగాలను కళాశాల లెక్చరర్లతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్పిఓ, ఎన్ఎస్ఎస్ వాలంటర్ మేడంలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ సంగీత, కంప్యూటర్ లెక్చరర్ స్వప్న, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : మండలం లోని లక్ష్మాపూర్ గ్రామానికి ఓ వ్యక్తి మద్యానికి బానిసై తన ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోండ్ల నర్సింలుకీ సవితతో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కొడుకులు సంతానం కలరు. నర్సింలు (35) గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై ఏ పని చేయకుండా జులాయిగా తిరుగు తున్నాడు. ఈ నెల 9 వ తేదీన ఉదయం 11 గంటలకు నర్సింలు భార్య సవిత తమ గ్రామానికి చెందిన వారి వివాహం ఎల్లారెడ్డిలో ఉండడంతో తన పిల్లలని తీసుకొని వివాహానికి వెళ్ళింది. సవిత తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి వచ్చి చూడగా నర్సింలు తన ఇంట్లో దూలానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడు. దీంతో ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com